# ECHO OF HIS CALL

ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

*India's National Spiritual Newspaper*

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | MAY 2023 | NO. 06


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 32 : 1-8**

1. తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు
   తన పాపమునకు ప్రాయశ్చితము నొందినవాడు ధన్యుడు.
2. యెహోవాచేత నిర్దోషి అని యెంచబడినవాడు
   ఆత్మలో కపటములేనివాడు ధన్యుడు.
3. నేను మౌనినై యుండగా దినమంతయు నేను చేసిన నా
   ఆర్తధ్వనివలన నాయెముకలు క్షీణించినవి.
4. దివారాత్రులు నీ చెయ్యి నా మీద బరువుగా నుండెను
   నా సారము వేసవికాలమున ఎండినట్టాయెను.
5. నా దోషమును కప్పుకొనక
   నీ యెదుట నా పాపము ఒప్పుకొంటిని
   -యెహోవా సన్నిధిని నా అతిక్రమములు ఒప్పుకొందు
   ననుకొంటిని. నీవు నా పాపదోషమును పరిహరించియున్నావు.
6. కావున నీ దర్శనకాలమందు భక్తిగలవారందరు నిన్ను
   ప్రార్థనచేయుదురు. విస్తార జల ప్రవాహములు పొరలివచ్చినను
   నిశ్చయముగా అవి వారిమీదికి రావు.
7. నా దాగు చోటు నీవే, శ్రమలోనుండి నీవు నన్ను రక్షించెదవు
   విమోచన గానములతో నీవు నన్ను ఆవరించెదవు
8. నీకు ఉపదేశము చేసెదను నీవు నడవవలసిన మార్గమును
   నీకు బోధించెను నీమీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను

# తెల్లవారుజామున

## AT THE BREAK OF DAWN!

**సహోదరి ఏంజెలిన్ సెల్వకుమారి**



మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామమున మీకు శుభములు. ప్రతిధ్వనించు పిలుపు పత్రిక ద్వారా మీ అందరిని ఈ విధముగా కలుసుకొనుట మహా సంతోషము. ఇంతవరకు మమ్ములను నడిపించిన దేవుని నమ్మకత్వము చాలా గొప్పది మరియు నిరంతరము ఆయన మమ్ములను నడిపించును.

దేవుడు ఆ పట్టణములో నున్నాడు దానికి చలనము లేదు అరుణోదయమున దేవుడు దానికి సహాయము చేయుచున్నాడు. కీర్తనలు 46 : 5

ఇది అందమైన వాగ్దానము. ఏది ఏమైనా, ఏ సందర్భములోనైతే వాగ్దానము ఇవ్వబడినదో ఆ సందర్భము చాలా ప్రాముఖ్యమైనది. కీర్తన 46 : 2వ వాక్యమును మనము చూద్దాము. అది ఈ విధముగా చెప్పుచున్నది,

1. భూమి మార్పు నొందినను
2. నడి సముద్రములలో పర్వతములు మునిగినను
3. వాటి జలములు ఘోషించుచు నురుగు కట్టినను
4. పర్వతములు కదలినను

...... తరువాయి భాగము 3 వ పేజిలో



**ప్రతిధ్వనించు పిలుపు**

## క్రిష్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

# from your dearly beloved brother...



REACHING NATIONS



## మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**

Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**

Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**

Sis. Jesy Veena Sam
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Dr. A. Richard Samuel, M.A., Ph.D.
Rev. Dr. K.R. Rajasekaran

**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**CORE LEADERS**

Bro. K. Puratchivendan
Dr. Rabinder Boaz, M.S.
Bro. A. Edward Durai
Bro. A. Alvin
Bro. K. Abraham
Sis. Dhanalakshmi Chinnaiah

**E.mail ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


## .......యెహోవాయందు నమ్మికయుంచువానిని కృప ఆవరించుచున్నది- కీర్తనలు 32 : 10.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు మధురమైన నామములో మీకు శుభములు తెలియజేయుచున్నాము.

మా పరిచర్యయొక్క అన్ని విషయములలో ప్రభువైన యేసుక్రీస్తు దయాళుడుగా ఉన్నాడు. అన్ని విద్యా సంస్థలు వేసవికాలపు విరామము కొరకు మే నెలలో మూసివేయబడతాయి. కాబట్టి స్థానిక సంఘములతో కలసి కొంత సువార్త పనిని చేయుటకు మరియు దేవుని రాజ్యమును విస్తరింపజేయుటకు ఈ దినములను ఉపయోగించుకొనండి.

మనము లోకమును చూచినప్పుడు యౌవనస్థులు మరియు యౌవనస్థురాండ్రు సంఘ కార్యక్రమములకు మరియు పరిచర్య కార్యక్రమములకు దూరముగా ఉంటు దేవుని నుండి దూరముగా వెళుతున్నారు. ఇది ప్రపంచమంతట జరుగుచున్నది. తలిదండ్రులు మరియు సంఘ పరిపాలనలు ఈ విషయములో చేయవలసినంత చేయలేకపోవుచున్నాయి.

కాబట్టి ఈ అవకాశమును ఉపయోగించుకొనుటచేత, లోకప్రజలు, రాజకీయనాయకులు మరియు పేరుగాంచిన దేవుని సేవకులు అనగా హితబోధను బోధించని వారు యౌవనస్థులను ఆకర్షించుచు మరియు శిక్షణను ఇచ్చుచు ఈ లోకపు తప్పుడు మార్గములలో వారిని సిద్ధపరచుచున్నారు. సంఘములలో యౌవనస్థుల యొక్క సంఖ్య తగ్గుచున్నది. ఇది చాలా బాధకరమైనది. కుటుంబములోని పెద్దలు దేవుని నీడక్రింద ఉంచుటకు ప్రయత్నము చేస్తున్నప్పటికి, యౌవనస్థులు దేవుని మార్గములను విడిచి వారికి ఇష్టము వచ్చినట్లు జీవించుటకు కోరుకొనుచున్నారు.

కాబట్టి క్రైస్తవ తలిదండ్రులు మరియు నాయకులైనటువంటివారు ఎక్కువగా ప్రార్థించి మరియు ప్రపంచమంతట ఉన్నటువంటి యౌవనస్థులు మరియు పిల్లల మధ్య దేవుడు ఉజ్జీవమును తీసుకొని వచ్చునట్లు ప్రభువుకు మొఱ్ఱపెట్టుటకు ఇది చాలా ఉన్నతమైన సమయము. ఇటువంటి భారమునే కలిగియున్న దేవుని ప్రజలతో మేము ఒక సమూహమును సిద్ధము చేశాము వీరు వారికొరకు ప్రార్థన చేయుటకు ప్రారంభము చేశారు. యౌవనస్థుల మరియు పిల్లల పేర్లు మాకు పంపి మీరు మాకు సహాయము చేయవచ్చును అప్పుడు మేము వారికొరకు దేవుని సింహాసనము యెదుట వారిని ఎత్తిపట్టుకొనగలము. మీరు దీనికొరకుగాను ఎటువంటి ధనమును పంపించవలసిన అవసరము లేదు. బదులుగా మీరు కూడ మాతో కలసి ఏకమనస్సుతో ప్రార్థనచేయవచ్చును మరియు యౌవనస్థులు మరియు పిల్లలకొరకు ప్రపంచ దృష్టి అను దీనికొరకు ప్రార్థన చేయవచ్చును. ఈ విషయములో మీ అభిప్రాయములను మేము కోరుకొనుచున్నాము.

ప్రారంభము చేయుటకు, మేము అన్ని దేశాల యౌవనస్థులు మరియు పిల్లలకొరకు ప్రార్థించుటకు ప్రతిరోజు ప్రార్థన సమయమును రాత్రి 10 గంటలకు నిర్ణయించాము. మీరు మీ దేశ కాలమాన ప్రకారము రాత్రి 10 గంటలకు ప్రార్థన చేయవచ్చును.

ఒక ప్రత్యేక విషయము కొరకు దేవుని పిల్లలందరు ఏకమనస్సుతో ప్రార్థనచేసినప్పుడు, పరలోకపు తండ్రి జవాబును ఇచ్చును అని మనము ఎరుగుదుము. అటువంటి యౌవనస్థుల మరియు పిల్లల యొక్క మంచి సాక్ష్యములను మీరు పొందుకున్నప్పుడు, దయచేసి మాకు వాటిని పంపుము. మేము అర్హత కలిగిన సాక్ష్యములను ప్రచురము చేయుటకు ప్రయత్నిస్తాము.

మేము మీ కొరకు ప్రార్థన చేస్తున్నాము. ఏ విధముచేతనైనను మహిమగల సువార్తను అన్ని దేశాలకు వ్యాపింపచేయుటకు మా హృదయపూర్వకముగా పోరాడుచున్నాము. దయచేసి ప్రార్థనలో మాతో చేతులు కలుపుము. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,


**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com



Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ☼ BIBLECOR - Postal Courses (3 languages) ☼ Media Ministry ☼ Online Courses ☼ Theological Correspondence Courses (2 languages) ☼ Church Planting ☼ Nehemiah Bible Colleges ☼ Gospel Printing Press ☼ Great Commission Partners ☼ St. Paul's Matriculation School ☼ Crusades ☼ Community Development

1వ పేజి తరువాయి భాగము

ఇట్లు, ప్రతిది మార్పు పొంచుచున్నప్పుడు, కదలుచున్నప్పుడు మరియు విశ్రాంతి లేకుండ ఉన్నప్పుడు బైబిల్ సెలవిచ్చునదేమనగా, దేవుడు వీటన్నిటి మధ్యలో ఉన్నాడు! మన చుట్టు ఉన్న ప్రతిది మార్పు పొందుచున్నప్పటికి, మనము మార్పు పొందము. దేవుడు అన్ని మార్పులు, కదలికలు మరియు తుపానుల మధ్య ఉన్నాడు. ఆయన తెల్లవారు జామున మనకు సహాయము చేయును. దేవుడు దయాళుడు! దేవుడు చేయునదంతయు మంచిది! ఆయన అసాధ్య ములయొక్క దేవుడైయున్నాడు.

మీరు పోరాడుచున్న అన్ని విషయాలు, ప్రయాసపడుచున్న విషయాలు మరియు ఇంక జవాబులు రాని ప్రార్థనలు, మిమ్ములను దాస్యత్వములో ఉంచిన విషయాలు, మిమ్ములను పరిమితులలో ఉంచిన విషయాలు అను మొదలగునవి యేసు నామములో విరుగగొట్ట బడతాయి. అరుణోదయమున దేవుడు దానికి సహాయము చేయుచున్నాడు ( కీర్తన 46 : 5).

## I. అరుణోదయము యొక్క ప్రాధాన్యత ఏమిటి?

### 1. అరుణోదయము అనేది నూతన కాలము యొక్క ప్రారంభము!

యూదా క్యాలెండర్ ప్రకారము, చీకటి 9 నుండి 10 వరకు కమ్ముకుంటుంది దాని తరువాత అరుణోదయము వస్తుంది. ఇది 12 మరియు 3 గంటల మధ్య ఉంటుంది. అది చీకటిని పారద్రోలి మరియు వెలుగును తీసుకొనివస్తుంది, నూతన దినము మరియు నూతన కాలము ప్రారంభమవుతుంది. మనము తుపానుల కాలములు, మార్పు మరియు గందరగోళము ద్వారా ఎందుకు వెళ్లాలి?

### 2. అరుణోదయము అనేది మార్పు చెందు కాలము!

అరుణోదయము అనేది రాత్రి మరియు పగలు మధ్య మార్పు చెందు కాలము. ఇది ఒక కాలమునుండి మరొక కాలమునకు మార్పు చెందుట, ఒక సమయము నుండి మరియొక సమయము. మార్పు అనేది అనిశ్చత యొక్క కాలము, ఎక్కడైతే ఒకరు మరొక మెట్టును తీసుకొను విషయములో, ఒకరు ఈ మార్గములో వెళ్లాలా లేక ఇతర మార్గములో వెళ్లాలా? ఇది గందరగోళము మరియు తికమక యొక్క కాలము. ఒకరు నిర్ణయమును తీసుకొను విషయములో ఇబ్బంది పడుచున్నాడు. ఇది భయ కాలమును కూడ సూచించుచున్నది- ఏమి జరుగుచున్నదో తెలియని భయము మరియు ఏమి జరుగబోవుచున్నదో అని భయము. లోకము మరియు దయ్యము మిమ్ములను మార్పు కాలమును ఈ విధముగా చూచుటకు కోరుకొనుచున్నది అని మీరు తెలుసుకోవాలి- గందరగోళ, తికమక, ఎదుర్కొనుట మరియు అనిశ్చత అను కాలము. ఏది ఏమైనా విరామము వచ్చు కాలముగా మనము దీనిని చూడాలని దేవుడు కోరుకొనుచున్నాడు. పురోగతి అను పదమును చూడుము.....ఇది ఆశ్చర్యపరిచే లేదా విస్మయము కలిగించే విధము. దేవుడు ఈ కాలమును పురోగతి కాలముగా చూచుచున్నాడు, అనగా విరామము ఇచ్చి దాని ద్వార వచ్చుట.

సంఘముగా, కుటుంబముగా, మరియు వ్యక్తులుగా, మనమందరము తరువాయి స్థాయికి మార్పు చెందినప్పుడు ఇది అభివృద్ధి యొక్క నూతన కాలము, పరిపక్వత, పురోగతి కాలముగా మనము కనుగొంటాము. చీకటిని పారద్రోలుటనే అరుణోదయము.

### 3. అరుణోదయము అనేది ఆత్మ సంబంధమైన యుద్ధము!

పురోగతి అనేది చాలా సులువు కాదు. ఇది విరుగగొట్టుచున్నది మరియు బయటకు వచ్చుచున్నది. ఇది యుద్ధము, ఇది పోరాటము! మీరు చీకటిని పారద్రోలుచున్నారు. ప్రయత్నము లేకుండ ఇది సంభవించదు మరియు వెలుతురును తీసుకొనిరాదు. దేవుడు మనలను పురోగతి కాలములోనికి పిలుచుచున్నాడు. మన పిల్లలకు, మన కుటుంబములకు మన సంఘములకు, మన పట్టణమునకు, మన దేశమునకు, ప్రపంచమునకు పురోగతిని తీసుకొని వచ్చుటకు ఆయన మనలను ఉంచాడు.

## యౌవనస్థుల మరియు పిల్లల శ్రద్ధ విషయమై ప్రపంచ దృష్టి

### GLOBAL VISION FOR YOUTH & KID CARE

దేవుడు యౌవన తరము యొక్క క్షేమము కొరకు మాకు ఒక ప్రత్యేకమైన భారమును ఇచ్చాడు మరియు పిల్లలు మరియు ఈ తరము యొక్క యౌవనస్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధను చూపుటకు మాకు సహాయమును చేశాడు, అన్ని దేశములలోని వారికి బోధించుట మరియు దేవుని రాజ్యము కొరకు వారిని సిద్ధపరచుట.

మేము ప్రపంచమంతటా ఇదే భారమును కలిగిన దేవుని ప్రజలను ఒక చిన్న సమూహముగా ఏర్పాటు చేశాము మరియు వారు ఏకమనస్సుతో ప్రతిదినము రాత్రి 10 గంటలకు ప్రార్థన చేయుటకు ప్రారంభము చేశారు. (మీ దేశము యొక్క కాలమాన ప్రకారము). మాతో కలవడానికి



మేము మిమ్ములను ఎంతగానో ఆహ్వాని స్తున్నాము. మీ ఇష్టతను దయచేసి మాతో తెలుపుము. మేము మీకు జవాబు ఇస్తాము.

తరువాత, మీరు మీ పిల్లల మరియు మనవలు మరియు మనవరాండ్ర ఆత్మ సంబంధమైన క్షేమము గురించి ఆలోచించి నట్లయితే, మీరు వారి పేర్లను వారి వయస్సుతో పాటు పంపించవచ్చును (పిల్లలు మరియు యౌవనస్థులు) వారు ఒకవేళ ఏదైనా అక్కఱ కలిగియున్నట్లయితే వాటిని పంపుము. మీరు 35 సంవత్సరముల కన్న తక్కువగా ఉన్నట్లయితే, మీ పేరును కూడ ప్రత్యక్షముగా జాబితాలో చేర్చవచ్చును. దయచేసి దీనికొరకు ధనమును పంపించవద్దు. దేవుడు మిమ్ములను ఆశీర్వ దించునుగాక.

Our contact details:
**GLOBAL VISION FOR YOUTH & KID CARE**
**Echo of His Call**
Mobile & WhatsApp No : +91- 98412 71858 &
+91- 98410 71858
E.mail ID : sam@echoofhiscall.org

**ఆమెన్!!! ఇది ఆత్మసంబంధమైన పురోగతి!!!**

మనము చీకటి మరియు అసాధ్యమైన విషయములను చూస్తాము అయితే అవి ముగింపు కాదు మన పురోగతికి సాధనములు. ఏలీయా శారీరకముగా, మానసికముగా, ఆత్మ సంబంధముగా కూర్చొనియుండెను, ఉద్రేక పూర్వకముగా అలసిపోయాడు. జీవించుటకు అతనికి అసాధ్యముగా ఉండెను. అతని జీవితములో చీకటి రోజులలో అది ఒక చీకటి రోజు. బయలు యొక్క యాజకులకు వ్యతిరేకముగా ఉజ్జీవ పరిచర్య తరువాత అనగా ఒకే ఒక సైన్యముగా ఏలీయా నడుచుకొనిన తరువాత, అతడు వినిన వర్తమానమేమనగా, అతడు చంపబడ బోవుచున్నాడని. అతడు ఆ వార్తను విని ఎంతగానో భయపడ్డాడు కాబట్టి నేరుగా ఆలోచించలేకపోయాడు. అతడు సెలవిచ్చిన దేమనగా-ఇంతమట్టుకు చాలును, నా ప్రాణము తీసికొనుము నా పితరులకంటె నేను ఎక్కువ వాడను కాను అని ప్రార్థన చేసెను!
1 రాజులు 19 : 4.

సమస్తము ముగిసినది అని అతడు భావించాడు మరియు అంత చీకటిమయము, తాను మార్పు కాలములో ఉన్నాడని అతడు కొంచెము గ్రహించాడు. మధ్యలో! అతడు చీకటిని చూచాడు కాని అరుణోదయమును చూడలేదు. దేవుడు చీకటిని విరుగగొట్టునట్లుగా అతనిని ఉంచాడు. ఈ సంవత్సరము దేవుడు మనలో కొందరిని మార్పు కాలములో ఉంచబోవుచున్నాడు కాబట్టి మనము చీకటిని పారద్రోలు వారముగా ఉన్నాము- చీకటిని పారద్రోలి మరియు వెలుతురును తీసుకొని వచ్చుట. ఆమెన్ అని గట్టిగా కేకలువేయుట!!!

ప్రాకారములు పడగొట్టువాడు వారికి ముందుగా పోవును..... మీకా 2 : 13 ఆమెన్. చీకటిని పారద్రోలుటకు మరియు వెలుగులోని నడిపించుటకు ఆయన మన ముందర నడుచును. వారు గుమ్మమును పడగొట్టి దాని ద్వారా దాటిపోవుదురు...... మీకా 2 : 13. ఆమెన్.

ఏదైతే మిమ్ములను పట్టుకొని మిమ్ములను చీకటిలో ఉంచినదో మరియు మిమ్ములను విరుగగొట్టినదో, మిమ్ములను పరిమితులనుగా చేసినదో, దానిలో నుండి బయటకు వచ్చుటకు దేవుడు మీకు సహాయమును చేయును, దీనిని ఆయన యేసు నామములో చేయును. ఏలయనగా ఆయన మీ ముందర నడచుచున్నాడు. గుమ్మములారా, మీ తలలు పైకెత్తికొనుడి మహిమగల రాజు ప్రవేశించునట్లు పురాతనమైన తలుపులారా, మిమ్మును లేవనెత్తుడి? ( కీర్తన24 : 7).

**పేరుగాంచిన పాట ఈ విధముగా చెబుచున్నది,**

**నా ముందు ఎవరు వెళ్లుదురో నేనెరుగుదును,**
**నా వెనుక ఎవరు వెళ్లుదురో నేనెరుగుదును**
**దేవదూత సైన్యము నా ప్రక్కన ఉన్నది......**
**నాకు విరోధముగా రూపింపబడినది ఏదియు వర్థిల్లదు.....**
**నేను భయపడను, ప్రభువు నాతో ఉన్నాడు.**

ముందుగా చెప్పబడిన విధముగా పురోగతి అనునది చీకటిని పారద్రోలి వెలుగులోనికి వచ్చుట. ఈ సంవత్సరము దేవుడు మనకు చీకటినుండి పురోగతిని ఇచ్చును కాబట్టి మనము వెలుగులోనికి విజయవంతముగా ప్రవేశిస్తాము.

## II. పురోగతి దేని నుండి?

### చీకటి- చీకటి దేనిని సూచిస్తుంది?

**(ఎ) అంధకార శక్తులు.**

క్రూరముగా ఉండు ప్రతిది చీకటియే. ఇది దయ్యమును అనగా ఈ యుగసంబంధమైన దేవతను సూచిస్తుంది. చీకటి అనునది అధికారము. కొలస్స.....1 : 13 సెలవిచ్చునదేమనగా - దేవుడు మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్య నివాసులనుగా చేసెను. అధికారము అనగా పెత్తనమును చెలాయించుట. మన జీవితములో ఎవరో ఒకరు ఉండి చివరి మాటను చెప్పుట లేక చివరి బటన్‌ను నొక్కుట అను విషయాలలో నడిపిస్తున్నట్లు మనలో కొందరు భావిస్తున్నారు ఇందులో మనము చెప్పునది ఏమియు ఉండదు. అరుణోదయము అనగా అంధకారము యొక్క అదికారమును విరిగగొట్టుట.

అంధకారము అనగా పాపముతో కూడినది ఏదైనా అయి ఉండవచ్చును, అది మనపై పెత్తనము చెలాయిస్తుంది, అణచివేస్తుంది మరియు మనలను స్వాధీనములో ఉంచుకొనును. మిమ్ములను పట్టుకొనిన ఒక అలవాటుతో మీరు పోరాడుచు ఉండవచ్చును దానిలో నుండి బయటకు రావాలనుకొనుచున్నారు అయితే పోరాడుచున్నారు. పేరుగాంచిన పరిపూర్ణ విశ్వాసులు కూడ పాపము చేత పట్టబడుచున్నారని మీకు తెలియునా? సాంకేతిక పరిజ్ఞానములో పురోగతి చెందడములో, ప్రతి ఒక్కరు వారి చేతులలో ఉన్న ఇంటర్‌నెట్‌కు ప్రవేశము కలిగియున్నారు. ఏమిటో ఆలోచించండి? ఇది పాపమునకు అనేక తలుపులను తెరచినది, అనగా మనము దానిని గురించి ఊహించలేము కూడ. సోషల్ మీడియాకు బానిసలై, టిక్‌టాక్ కొరకు సమయమును గడుపుచు మరియు యూట్యూబ్ ట్రైలర్స్, నగ్న చిత్రాలు, వీటి విషయములో వయస్సుతో సంబంధము లేకుండ బానిసల వుచున్నారు. సాధనములు తమ చేతులలో ఉన్న కారణముచేత నగ్న చిత్రాలకు పిల్లలు కూడ బానిసలగుచున్నారు.

అంధకారసంబంధమైన దేవత మనసము యము, మన ఆలోచన, మన ఉద్రేకములను చెడు ఆలోచనలతో సంపూర్ణముగా స్వాధీనములో ఉంచుకొన్నాడు.

...... తరువాయి భాగము 6వ పేజిలో

नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

माध्यम: हिन्दी

Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ★ ECHO OF HIS CALL ★ Estd.: 1969

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 53 वर्षों से सेवारत वरिष्ठ पासवान

सर्टिफिकेट इन थियोलॉजी – 1 साल
डिप्लोमा ऑफ थियोलॉजी – 2 साल

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

★ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ★

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మే 19 2023 నుండి జూన్ 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

| | |
|---|---|
| మే 19 | : మా ముద్రణయంత్రము మరియు 16 భాషలలో దానియొక్క ప్రచురణలు, మరియు మిషన్ ఫీల్డులకు పంపించుట అను వాటిని దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 20 | : మా పరిచర్య ప్రయాణమును ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| మే 21 | : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలోని సభ్యులందరిని ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 22 | : మన ప్రభువు మా సీనియర్ పాస్టరైన పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకై దేవుని స్తుతించుడి. |
| మే 23 | : మా బైబిల్ కోర్ ( బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు) మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను ఆశీర్వదించినందుకు దేవుని స్తుతించుడి. |
| మే 24 | : మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్‌ను అనుగ్రహించినందుకు దేవుని స్తుతించుడి. |
| మే 25 | : మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములలోని ఆదివారపు కార్యక్రమములను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 26 | : మా నెహెమ్యా బైబిల్ కళాశాల యొక్క నూతన ఉపదేశకుడిని బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 27 | : గందరగోళము మరియు యుద్ధ వాతవరణము మధ్యలో అన్ని దేశాలను దేవుడు కాపాడుచున్నందుకు ఆయనను స్తుతించుడి. |
| మే 28 | : మా పనివారి కుటుంబములమీద ఆయన ఆశీర్వాదములు కుమ్మరించబడినందున దేవుని స్తుతించుడి. |
| మే 29 | : రాజకీయ మరియు మత వ్యతిరేకతల మధ్యలో మన క్రైస్తవ పరిచర్యలు ఎంతగానో ప్రయాసపడుచున్నాయి. |
| మే 30 | : మిషన్ పనివారి గొప్ప సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి. |
| మే 31 | : సమాజమునందు అన్ని రంగాలలో స్త్రీలు లేవనెత్తబడుచున్నందుకు దేవుని స్తుతించుడి. |
| జూన్ 01 | : మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు నూతన విధ్యార్థులను అనుగ్రహించినందుకు దేవుని స్తుతించుడి. |
| జూన్ 02 | : మా సువార్త ముద్రణా యంత్రము మరియు దానియొక్క నిరంతర కార్యక్రమములు మరియు దానియొక్క శక్తివంతమైన పనివారిని బట్టి దేవుని స్తుతించుడి. |
| జూన్ 03 | : 5 నిమిషముల యూట్యూబ్ వర్తమానముల కొరకు సాక్ష్యములు మరియు సబ్‌స్క్రైబర్లు పెరుగుచున్నందును బట్టి దేవుని స్తుతించుడి. |

### ప్రార్థించుటకొరకు విషయాలు

| | |
|---|---|
| జూన్ 04 | : మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబముల కొరకు ప్రార్థించుము. |
| జూన్ 05 | : మా ఉద్యోగస్థుల మంచి ఆరోగ్యము మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యము కొరకు ప్రార్థించుము. |
| జూన్ 06 | : అన్ని పరిస్థితులు మరియు ప్రణాళికలలో అన్ని దేశాలు ఐక్యత మరియు అభివృద్ధిని కలిగియుండునట్లు ప్రార్థించుము. |
| జూన్ 07 | : అన్ని క్రైస్తవ సంస్థలపై ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు ప్రార్థించుము. |
| జూన్ 08 | : సువార్త అందని ప్రదేశాలకు సువార్తను తీసుకొని వెళ్లే విషయములో మమ్ములను బలపరచునట్లు ప్రార్థించుము. |
| జూన్ 09 | : భూమిమీద దేవుని రాజ్యమును కట్టుటకు ఆయన ఎక్కువ దర్శనములను ఇచ్చునట్లు ప్రార్థించుము. |
| జూన్ 10 | : వైరల్ జ్వరము మరియు నూతన అంటువ్యాధులకు వ్యతిరేకముగా కాపుదల కొరకు ప్రార్థించుము. |
| జూన్ 11 | : ప్రపంచములోని యౌవనస్థులు మరియు పిల్లలు యేసుక్రీస్తును వారి స్వంత రక్షకునిగా అంగీకరించునట్లుగా ప్రార్థించుము. |
| జూన్ 12 | : మా సీనియర్ పాస్టరైన యస్. శ్యామ్ సెల్వరాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యుల మంచి ఆరోగ్యము మరియు కాపుదల కొరకు ప్రార్థించుము. |
| జూన్ 13 | : అన్ని సాధ్యమైన మార్గములు మరియు పరిమాణములలో మా పరిచర్యలు విస్తరింపబడునట్లుగా ప్రార్థించుము. |
| జూన్ 14 | : 2023 మరియు 2024వ అకాడమిక్ నూతన సంవత్సరమునకుగాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలకు అర్హత కలిగిన విద్యార్థులు ప్రవేశించునట్లు ప్రార్థించుము. |
| జూన్ 15 | : రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు మరియు లోకములోని ప్రభుత్వ అధికారులందరి కొరకు ప్రార్థించుము. |
| జూన్ 16 | : 2023 మరియు 2024వ అకాడమిక్ నూతన సంవత్సరమునకుగాను మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు ప్రార్థించుము. |
| జూన్ 17 | : మా సహకారులు, క్షేమమును కోరుకొనువారు మరియు స్నేహితులు అనగా మా పరిచర్యలను ప్రార్థన మరియు ఆర్థిక సహకారము ద్వార ఎత్తిపట్టుకొనువారికొరకు ప్రార్థించుము. |
| జూన్ 18 | : మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులకొరకు ప్రార్థించుము. |

4వ పేజి తరువాయి భాగము..

ఇది మన సమాధానమును, మన కుటుంబ సంబంధములను, దేవునితో మన సంబంధ మును మరియు అన్నిటికి పైగా మన హృదయములను, మనస్సును మరియు ఆత్మను పాడుచేయచున్నదని మనము ఎరుగకపోవుట. అతిప్రాముఖ్యముగా తరువాయి తరముమీద ఇది ప్రభావమును చూపుతుంది. మన ప్రతి కార్యమును మన పిల్లలపై ప్రభావమును చూపుతుంది.

మన జీవితములను, మన కుటుంబములను, మన సంఘములను, మన పరిచర్యను లేక దేవునితో మన నడకను అనుమొదలగు వాటిపైన ఎటువంటి అధికారమును కలిగియు న్నప్పటికి దానినుండి పురోగతి పొందునట్లుగా దేవుడు మనకు సహాయము చేయును గాక.

**(బి) అజ్ఞానము**

ఎఫెసీ.... 4 : 18 సెలవిచ్చునదేమనగా, వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యము వలన తమలోనున్న అజ్ఞానముచేత దేవుని కలుగు జీవములోనుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు.

అజ్ఞానము అనేది దేవుని రాజ్యములో ప్రతికూలత మనస్సులో అజ్ఞానము ఉండుట చేత. దయ్యము మనము అజ్ఞానముగా ఉండాలని కోరుకొనుచున్నాడు. నాకు తెలియదు అని చెప్పవద్దు. 2వ కొరింథీ 4 : 4 సెలవిచ్చునదేమనగా, దేవుని స్వరూపియై యున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసు లైనవారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను.

**(సి). మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయుట**

కొన్నిసార్లు మనము బైబిలును చదువుదుము అయితే నిజముగా గ్రహించము. మంచి క్రైస్తవులని వారిని వారు పిలుచుకొను కొంతమంది క్రైస్తవులు లోతైన అనుభవము ఇంకను కలిగియుండలేదు. ఎందుకు చీకటి నిలిచియున్నది? దేవుని మాటను చదువుము. అజ్ఞానములో ఉన్న మీకు పురోగతిని ఇవ్వమని దేవుని అడుగుము. జ్ఞానముకొరకై దేవుని అడుగుము..... ఆయన ధారాళముగా దయచేయును (యాకోబు 1 : 5) మరల సాంకేతిక పరిజ్ఞానము బైబిలును మన చేతిలోనికి ఇచ్చినది, మనము అన్ని వర్షన్‌లలో బైబిలునకు ప్రవేశము కలదు, వేరువేరు భాషలు, మరియు వేరు వేరు అక్షర రకములు అన్ని సమయ ములలో సిద్ధముగా అందుబాటులో ఉన్నాయి, నేను దానిని గురించి చాలా సంతోషముగా ఉన్నాను అయితే అదే సమయములో, మేము ఎక్కువగా ఆన్‌లైన్ బైబిల్‌మీద ఆధారపడుటకు ప్రారంభము చేశాము. దానిని మనము మన చేతులలో కలిగియున్నప్పటికి, దానిని మనము మన హృదయములలో మరియు మనస్సులలో కలిగియుండలేదు.

గతములో, ప్రజలు వారి బైబిల్లను పరిశోధించి బిబ్లికల్ రెఫరెన్సులను చెప్పగలిగేవారు, అయితే ప్రస్తుతము వారు గూగుల్‌ను అడుగుచున్నారు. నా లక్ష్యము ఏమనగా ఒకరోజు వస్తుంది, అన్ని ఆన్‌లైన్ వర్షన్లు నిలిపివేయబడతాయి. అప్పుడు మనకు ఏమి సంభవిస్తుంది? దయ్యము దేవుని వాక్యమునకు ఎంతో ఉచితముగా ప్రవేశమును కల్పించినట్లు ఉన్నది మరియు మనము దానిమీద ఎంతగానో ఆధారపడియున్నాము, ఒక దినము వస్తుంది అప్పుడు ఆన్‌లైన్ వర్షన్ రద్దు చేసినప్పుడు, మనము దేవుని వాక్యమును కలిగియుండము. మన బైబిలును ఎంతో ఆసక్తితో మనము చదువుదాము, దానిని కంఠస్థము చేద్దాము, రాత్రింబగళ్లు దానిని ధ్యానిద్దాము అప్పుడు దేవుని వాక్యము మన హృదయములలో వ్రాయబడియుంటుంది.

## III. ఏ విషయములో పురోగతి?

వెలుగు- ఏమిటి వెలుగు?

**(ఎ) వెలుగు అనగా గ్రహించడము!**

విషయములను గ్రహింపులోనికి తీసుకొని వచ్చును...... దేవుడు వెలుగైయున్నాడు, ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. 1 యోహాను 1 : 5. వెలుగు ఉన్నప్పుడు శక్తి యుండును. దైవిక వెలుగునుండి ఆత్మసంబంధ మైన శక్తి వచ్చును. అది మన హృదయములను వెలిగించును. అది మనము చాలా స్పష్టముగా చూచుటకు మనకు సహాయము చేయును. అది మనలను స్వతంత్రులనుగా చేయును మరియు విషయాల పట్ల సరియైన అవగాహనను ఇచ్చును. వెలుగు ప్రత్యక్షతను అనుగ్రహించును. బైబిల్ దేవుని యొక్క సత్యము, ఇది దేవుని వెలుగు. నీ వెలుగును నీ సత్యమును బయలుదేరజేయుము, అవి నాకు త్రోవచూపును అవి పరిశుద్ధ పర్వతమునకును నీ నివాసస్థలములకును నన్ను తోడుకొని వచ్చును (కీర్తనలు 43 : 3). వెలుగు లేకపోయినట్లయితే, సత్యము లేదు, అరుణో దయము లేదు! మనకు వెలుగు కావలసియు న్నట్లయితే మనము పర్వతమునకు (దేవుని సన్నిధికి) వెళ్లవలెను అనగా ఎక్కడ దేవుడు నివసిస్తాడో. లేకపోతే మనము ఇంకను అదే స్థలములో ఉంటాము మరియు దేవుని పర్వతమునకు వెళ్లుటకు అసాధ్యము అవుతుంది.

...... తరువాయి భాగము 9 వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**డిప్లమ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## PLEASE PRAY FOR OUR MINISTRIES AT THE HEAD QUARTERS

1. Prayer Service : 24 hours
2. **BIBLECOR -** Bible Correspondence Courses : English, Tamil & Hindi
3. **ECHO OF HIS CALL** - Monthly Magazines : English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
4. Nehemiah Bible Colleges (Two Centres) (Evening / Residential)
5. Theological Correspondence Courses: English & Tamil
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools : 8.30 a.m. & 4.00 p.m. Sunday
13. **Tamil Services : 8.00 a.m. & 10.00 a.m. Sunday**
14. **Hindi Service : 4.00 p.m. Sunday**
15. **Telugu Service : 5.00 p.m. Sunday**
16. **English & Tamil Service : 6.00 p.m. Sunday**
17. Pastors' Counselling : 4.00 p.m. Sunday
18. Women's Prayer : 5.30 p.m. Wednesday
19. Mid-week Bible study : 6.30 p.m. Wednesday
20. Men's Prayer : 7.00 p.m. Friday
21. Discipleship Meeting : 6.00 p.m. Saturday
22. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
23. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
24. Ministers Review Meeting : 5.30 p.m. First Saturday
25. Parents' Prayer : 4.00 p.m. First Sunday
26. Night Prayer : 9.30 p.m. Second Friday
27. Fasting Prayer : 9:30 a.m. Third Saturday
28. Holy Communion : Second Sunday Services
29. Youth / Kid Prayer : 10.00 p.m. daily
30. Staff Devotion : 9.00 a.m. daily
31. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## WANTED

1. Office Staff with Computer Knowledge
2. Security, House Keeping & Cooks

**Echo of His Call,**
Chepauk, Chennai - 05.
Telephone Numbers :
044 -2852 8282, 2852 9293, 2854 7766, +91 97908 05460

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## దేవుని కృప!

దరిద్రులను అధికారులతో కూర్చుండబెట్టుటకును మహిమగల సింహాసనమును స్వతంత్రింప జేయుటకును వారిని మంటిలోనుండి యెత్తువాడు ఆయనే లేమిగలవారిని పెంటకుప్ప మీది నుండి లేవనెత్తువాడు ఆయనే.... 1 సమూయేలు 2 : 8.

అది మనోహరమైన ఉదయకాలము! ఆ ఆదివారపు ఉదయము, నా తాత, అమ్మమ్మ, తల్లి, తండ్రి మరియు పిల్లలందరు వస్త్రములు ధరించుకొని నెల్లొరైక్కోనమ్ అని పిలువబడిన చిన్న గ్రామములో ఉన్న సి.యస్.ఐ నకు సంతోషముగా నడుచుకొనుచు వెళ్లుచుంటిమి. నేను 12 సంవత్సరముల వయస్సును కలిగియుంటిని మరియు ప్రతి ఒక్కరిని చూచుచుంటిని. వారిలో ప్రతి ఒక్కరు ఏదో ఒక విధమైన గౌరవప్రదమైన అర్హతను కలిగియుండిరి. నా యందు ప్రాముఖ్యమైన విషయము ఏమి లేదని నేను భావించాను. నేను ప్రభువైన యేసుక్రీస్తును సంఘములో ఆరాధించుచుంటిని. ఆ సమయములో ఒక పెద్ద ప్రశ్న నాలో లేవనెత్తబడినది. ప్రభువైన యేసుక్రీస్తు తన పరలోకపు అర్హతలన్నిటిని విడిచిపెట్టి మానవజాతికి ఈ గొప్ప నూతన జీవమును ఇచ్చుటకు ఈ లోకమునకు వచ్చాడు. నన్ను నేను ప్రశ్నించుకున్నాను, నా కాపరివలె నేను ఎందుకు దేవుని సేవకుడను కాకూడదు? ఆ దినము నేను సంఘములో ఉన్నప్పుడు ప్రభువైన యేసుక్రీస్తు నాతో చాలా స్పష్టముగా మాట్లాడాడు.

ఆ దినము, పాస్టరుగారు ప్రవక్తయైన సమూయేలును గురించి మాట్లాడాడు. పాస్టరుగారు 1 సమూయేలు 3వ అధ్యాయమును నుండి బోధించారు.

1 సమూయేలు 3 : 1-4నందు, ఆ దినములలో యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదు, ప్రత్యక్షము తరుచు తటస్థించుటలేదు అని మనము చదువుకుంటాము. ఆ సమయములో సమూయేలు దేవాలయములో యాజకుడైన ఏలీయెదుట పరిచర్యచేయుచుండెను మరియు ఒకరాత్రి నిద్రించుటకు విశ్రమించెను. ఆ సమయములో, దేవుడు సమూయేలును పిలిచాడు. నా పాస్టరుగారు ఈ సందర్భమును ప్రకటించుచుండెను మరియు దేవుడు ఆ బాలుడైన సమూయేలును ఇశ్రాయేలులో న్యాయాధిపతినిగాను మరియు ఒక గొప్ప ప్రవక్తగాను లేవనెత్తాడు అనే సత్యమును ప్రకటించుచుండెను.

ఈ మాటలు నాకు చాలా ప్రాముఖ్యముగా ఉండెను మరియు అవి నా జీవితమునకు కేంద్రముగాను వాటితోనే నా జీవితము నడిచేదిగా ఉండెను.

1. నేను నా సంఘమును మరియు ప్రజలను ప్రేమించాను. నేను ప్రతి శనివారము సంఘము కూడుకొను స్థలమునకు వెళ్లి శుభ్రముచేసి అక్కడనున్న కుర్చీలను మరియు బల్లలను శుభ్రము చేసెడివాడను. నేను ప్రార్థన స్థల మైదానమును కూడ శుభ్రము చేయుటకు ఆసక్తి కలిగియుంటిని. నేను సంగీత వాయిధ్యములైన డ్రమ్, కంజీరు మరియు హార్మోనియమ్ అను వాటిని సరియైన స్థలములో ఉంచుతు ఉండేవాడిని. తరువాత, నేను గుడ్‌న్యూస్ ప్రేయర్ బ్యాండ్ అని పిలువబడిన ఒక ఉప పరిచర్య సమూహమును ఏర్పాటుచేశాను మరియు సంఘ నిర్వాహణలో మరియు పరిచర్యలలో మా సంఘమునకు సహాయము చేయుటకు ప్రారంభము చేశాను.

2. నేను నా పాస్టర్లకు శరీరసంబంధమైన సహాయమును కూడ చేయుచుంటిని. నేను వారి సంచులను మోయుచు, వారి బూట్లను శుభ్రముచేయుచు, ఉదయకాలము, మద్యాహ్నము మరియు రాత్రి బోజనమును నా ఇంటి నుండి తీసుకొని వెళ్లి వారికి పరిచర్య చేయుచుంటిని. ఇట్లు, నేను నా పాస్టర్లకు మరియు ఇతర దేవుని సేవకులకు సేవచేయుచుంటిని.

3. నేను నా సంఘ సభ్యులపట్ల చక్కగా ప్రవర్తించుచుంటిని. నేను వారందరికి ఒక మంచి సహెూదరుడిగా జీవించాను మరియు నేను ప్రతి విషయములో వారికి సహాయము చేశాను.

నేను పరిచర్య చేయు స్వభావమును కలిగయున్నప్పటికి, మాటలాడుటలో చాతుర్యము కలిగినవాడనుకాను, మరియు నాకు జ్ఞాపకశక్తి కూడ తక్కువగా ఉండెను. నేను చక్కగా చదువుకోలేదు మరియు నేను చాలా చిన్న తలాంతులను మరియు వరములను కలిగియుంటినని ఎరుగుదును. నేను నా జీవితమును ఇతరులతో పోల్చుకున్నప్పుడు ఈ విషయములను గ్రహించాను.

నా వయస్సులోని నా స్నేహితులు మంచిపేరు కలిగిన కళాశాలలకు చదువుకొనుటకు వెళ్లారు, ప్రత్యేకమైన కోచింగ్‌కు వెళ్లారు, అనేక భాషలను నేర్చుకొన్నారు, వారి నైపుణ్యములను అభివృద్ధి చేసుకున్నారు. ఉదాహరణకు కరాటేను నేర్చుకొనుట మరియు వారి జ్ఞానమును అభివృద్ధి పరచుకొనుటకు అనేక ఇతర సంస్థలకు వెళ్లారు. అయితే దేవుడు సంఘము మరియు దేవుని సేవకులకు సేవచేయు సామర్థ్యమును అనుగ్రహించాడు.

ప్రభువైన దేవుడు సమూయేలును లేవనెత్తినట్లుగా నన్ను కూడ దీనస్థితిలో నుండి లేవనెత్తాడు. నా పదవీ కాలమంతయు నేను ఒక బాధ్యత కలిగిన మరియు నమ్మకమైన ప్రభుత్వ సేవకునిగా 23 సంవత్సరములు పనిచేశాను బలపరచు ఆయన సన్నిధి ఎల్లప్పుడు నాకు తోడుగా ఉండెను. దీనికి గుర్తుగానే ప్రభుత్వమునకు నేను చేసిన సేవకు నన్ను గౌరవించి నా పరిచర్యను కూడ కొనసాగించుటకు నాకు ప్రత్యేక అనుమతిని కూడ ప్రభుత్వము అనుగ్రహించినది.

దేవుడు రెండు స్థలములలో శక్తిలోపము లేకుండ పనిచేయుటకు సహాయము చేశాడు మరియు నేను దీనిని వింతలలో వింతగా పరిగణించాను!

సమూయేలు సంఘమును ప్రేమించాడు మరియు దైవజనుడికి పరిచర్య చేయుట భాగ్యము అని భావించాడు. కాబట్టి, దేవుడు అతనిని ఒక గొప్ప ప్రవక్తగా ఆత్మసంబంధమైన రాజ్యములో లేవనెత్తాడు అంతమాత్రమే కాకుండ ఇశ్రాయేలులో ఒక న్యాయాధిపతిగా లేవనెత్తాడు.

మీరు కూడ మీ సంఘమును మరియు మీ సేవకులను గౌరవించినట్లయితే, మీరు ఖచ్చితముగా ఒక ఉన్నత స్థానమును చేరుకుంటారు.

6వ పేజి తరువాయి భాగము

## (బి) వెలుగు మార్పును తీసుకొనివస్తుంది!

అరుణోదయము- అనగా యేసుక్రీస్తునందు రూపాంతరము అందుబాటులో ఉన్నది. ఒక వెలుగుసౌలును పౌలుగా మార్చినది. వెలుగు అనునది సువార్త. అంధకారములో నుండి వెలుగు ప్రకాశించును గాక అని పలికిన దేవుడే తన మహిమను గూర్చిన జ్ఞానము యేసుక్రీస్తు నందు వెల్లడిపరచుటకు మా హృదయములలో ప్రకాశించెను 2 కొరింథీ...4 : 6 వెలుగు దేవుని మహిమయై ఉన్నది, అది ప్రకాశించినప్పుడు, మార్పును తీసుకొని వస్తుంది. మన మందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువుయొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడు చున్నాము 2 కొరింథీ....3 : 18. దేవుని వాక్య సమాచారము ఏ వ్యక్తినైనను మార్చును.

వెలుగు మార్పును తీసుకొనివచ్చు ఒక సాధనము. విశదపరచు సువార్త వెలుగును తీసుకొని వచ్చును. సంఘములో మనము ఎందుకు బోధిస్తాము? ఒక గంటసేపు దేవుని వాక్యము వినుచు ఎందుకు కూర్చుంటాము? ఇది సమాచారము కాదా, ఇది జ్ఞానము కాదా, ఇది మనలను మార్చును. అరుణోదయము అనునది క్రీస్తువలె మార్పుచెందుట. మనము రూపాంత రము చెందుదము గాక.

అరుణోదయమున దేవుడు మన దగ్గరకు వచ్చి మనకు సహాయమును చేయును అని నేను నిజముగా ప్రార్థించుచున్నాను. మనము అరుణోదయమును కలిగియుందాము. అరుణోదయమున ఒక గొప్ప శక్తి ఉన్నది. యేసు అరుణోదయమున మరణమును విరిచాడు. యేసు సమాధిలోనుండి బయటకు వచ్చాడు. అరుణోదయమున వెలుగైన యేసు బయటకు వచ్చుటకు కోరుకున్నాడు. ఇది శక్తివంతమైన సత్యము.

మన నూతన నిబంధన అరుణోదయముమీద ఆధారపడియున్నది. పునరుత్థానపు కథ అరుణోద యముననే సంభవించినది. అరుణోదయమున ప్రతి దేవుని వాగ్దానము అవును అన్నట్లుగా మరియు ఆమెన్ అన్నట్లుగా ఉన్నాయి. మరియు క్రీస్తు లేపబడియుండనియెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసమును వ్యర్థమే. 1కొరింథీ... 15 : 4 అరుణోదయమున శక్తి ఉన్నది. ఈ సంవత్సరము అరుణోదయ సంవత్సరము.

తుదకు, యాకోబు గురించి మాట్లాడుకుందాము. మొదట, బైబిల్ సెలవిచ్చునదేమనగా, యాకోబు దేవునితో అరుణోదయము వరకు పోరాడాడు మరియు అప్పుడే అతడు పురోగతిని సాధించాడు. యాకోబు ఒక్కడు మిగిలిపోయెను, ఒక నరుడు తెల్లవారు వరకు అతనితో పెనుగులాడెను. తాను అతని గెలువకుండుట చూచి తొడగూటిమీద అతనిని కొట్టెను. అప్పుడతడు ఆయనతో పెనుగులాడుటవలన యాకోబు తొడగూడు వసిలెను. ఆయన తెల్లవారు చున్న ది గనుక నన్ను పోనిమ్మనగా అతడు నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యననెను ఆదికాండము 32:24-26

ఇశ్రాయేలు రాజ్యము అక్కడ జన్మించినది. అరుణోదయము చాలా శక్తివంతమైనది. మీరు దేనిని గురించి ప్రార్థించుచుండిన జవాబును పొందుకొనెంతవరకు ప్రార్థన చేయుము, నిర్ణయము తీసుకొనవద్దు! నిరంతరము ప్రార్థించుము మరియు యాకోబువలె పోరాడుము అప్పుడు మీరు అరుణోదయమున పురోగతిని సాధిస్తారు.

రెండవదిగా, యాకోబు తన సహోదరుడు తనమీద దాడిచేస్తాడని భయపడ్డాడు మరియు సమాధానపరచు అర్పణలను ఏశావునకు పంపించాడు. ఆ అర్పణలు అతనిని శాంతింపజేస్తాయని అతడు అనుకున్నాడు. అయితే వాస్తవమునకు జరిగినది ఏమనగా, దేవుడు ఎటువంటి సమస్యలు లేకుండ ఇద్దరు సహోదరులు సమాధానమును కలిగియుండు నట్లు చేశాడు. ఏది ఏమైనా, యాకోబు తొడగూటి మీద దేవుడు దాడి చేశాడు, దాని తరువాతనే అతని ప్రవర్తనలో మార్పు వచ్చినది. దేవుడు మన జీవితములలో పని చేయనిద్దాము, ఆయన పని చేసినప్పుడు, మన ప్రవర్తన మార్పు చెందుతుంది. మనము ముందటి వలెనె ఎప్పటికి ఉండము. పురోగతి తరువాత నూతన రాజ్యము ఏర్పాటు చేయబడినది మరియు మీ పురోగతి తరువాత, ఒక కాలము బయటకు వస్తుంది!
ఒక పెద్ద మార్పు చోటుచేసుకుంటుందని నేను విశ్వసించుచున్నాను. ఒక పెద్ద మార్పు. చీకటిలో బానిసలుగా ఉంటు ఎంతగానో నియంత్రించబడిన కాలమును చూస్తాము అయితే అరుణోదయమున ఒక మార్పు చోటుచేసుకుంటుంది. ఒక నూతన అధ్యాయము, పురోగతికి సంబంధించిన ఒక కాలము వస్తుంది. వ్యక్తిగతముగా, ఒక కుటుంబముగా, ఒక సంఘముగా మరియు ఒక రాజ్యముగా మార్పు చోటచేసుకొనబోతుంది. ఏదో ఒకటి విడుదల పొందబోవుచున్నది.

అయితే మనము విరుగగొట్టబడాలి. మనము విరుగగొట్టబడకపోయినట్లయితే మనము ప్రవేశించ లేము. తల్లియైన కోడి గుడ్లమీద సరియైన సమయము కూర్చోవాలి మరియు సరియైన ఉష్ణోగ్రతలో కూర్చోవాలి, అప్పుడే గ్రుడ్లు పగిలి జీవము బయటకు వస్తుంది. ఏ విధముగా విరుగగొట్టబడాలో మనకు తెలియనంతవరకు మనము జన్మను ఇవ్వలేము. అరుణోదయమున, వెలుగు వచ్చును. అయితే ఆ వెలుగు లోనికి దూసుకొనివెళ్లాలి. ఒకసారి అది తన ప్రకాశమును పంపించినప్పుడు ఒక నూతన ప్రారంభమును విడుదల చేయును, ఒక మహాద్వారము ప్రత్యక్షమగుతుంది, వెలుగు యొక్క నూతన కాలము వచ్చును.

మనందరి జీవితములలో పురోగతి వచ్చునుగాక. ఏలయనగా దేవుడు అరుణోదయమున మనకు సహాయము చేయును. మీరు కదలింపబడరు. దేవుడు మీతో కూడ ఉన్నాడు. ఆ నిశ్చయతతో ముందుకు వెళదాము!

ప్రభువు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

************

**ST. PAUL'S MATRICULATION SCHOOL,**
**Medavakkam, Chennai - 100. (Christian Management)**

1. English Teachers for K.G., Primary, Middle & Secondary School
2. Hindi Teachers for Primary & Higher Classes
3. Physical Education Teacher
4. Security & House Keeping Staff

Free Accommodation available.

Also Office Staff (with Computer Knowledge) for our Head Office at Chepauk, Chennai – 5.

Apply to : sam@echoofhiscall.org
Phone No: +91 97908 05460, 044-2852 8282

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-    జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th MAY, 2023
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**